లక్ష్మీగూడలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్


శంషాబాద్ మండలంలో అంబేద్కర్ జయంత్యుత్సవాల్లో పాల్గొన్న చైర్‌పర్సన్ సుష్మారెడ్డి

శంషాబాద్ పట్టణంలో అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొని అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, చిట్టిబాబు తదితరులు

మహోన్నతునికి మహా నివాళి

● నివాళులర్పించిన ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, ప్రకాశ్ గౌడ్

రాజ్యాంగ నిర్మాతకు నగర జనులు ఆదివారం పెద్ద పెట్టున నివాళులర్పించారు. ఏప్రిల్ 14న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి కావడంతో నగర వ్యాప్తంగా ఉన్న ఆయన అనుచరులు, అభిమానులు నగరంలో వీధి వీధిలో జయంత్యుత్సవాలు జరుపుకున్నారు. నగరంలోని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు, విద్యాలయాలలో అంబేద్కర్ జయంతిని ఒక పండుగలా జరుపుకున్నారు. పలువురు నేతలు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వారి వారి కార్యాలయాలలో అంబేద్కర్ జయంత్యుత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశంలో అస్పృశ్యత నిర్మూలనకు మహోద్యమాన్ని చేపట్టి దేశ వ్యాప్తంగా దళిత జనుల్లో సాంఘిక, విద్య, రాజకీయ చైతన్యాన్ని రగిలించిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఆయన దేశ ఏకీకరణకు, అంటరానితనం నిర్మూలనకు ఎంతగానో కృషి చేశారని నగర జనం ఆయన సేవల్ని కొనియాడారు. -జోన్ బృందం

యూసుఫ్‌గూడలో కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు కేక్ తినిపిస్తున్న బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నర్సింగ్ దాస్

వెంగళరావునగర్ డివిజన్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి, కార్పొరేటర్ దేదీప్యారావు

ఖైరతాబాద్ రైల్వే గేటు వద్ద అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్

అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రొ.జయశంకర్ తెలంగాణ వ్యవసాయ వర్సిటీ వీసీ డా.వెంకటరమణ, తదితరులు

మణికొండలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ తదితరులు

రహ్మత్‌నగర్ డివిజన్ కార్మిక నగర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ సీఎన్ రెడ్డి

యూసుఫ్‌గూడ పోలీస్ బెటాలియన్‌లో అంబేద్కర్ చిత్రపటానికినివాళులర్పిస్తున్న కమాండెంట్ మురళీకృష్ణ, బెటాలియన్ అధికారులు,


బంజారాహిల్స్‌లోని తెలంగాణ భవన్‌లో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నియోజకవర్గం ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి

ఎర్రగడ్డ డివిజన్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సంజీవ

నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కమిషనర్ ప్రవీణ్ కుమార్


హిమాయత్‌నగర్ వైజంక్షన్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నేతలు మన్నె గోవర్ధన్‌రెడ్డి,బాబుయాదవ్


నారాయణగూడలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న హిమాయత్ నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి

జూబ్లీహిల్స్ డివిజన్‌లోని ఫిలింనగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్

రాజేంద్రనగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నిమ్స్ దవాఖానలో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప

ఎర్రమంజిల్‌లోని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ కేంద్ర కార్యాలయంలో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి

సమాజ నిర్మాణంలో కవుల పాత్ర కీలకం

హిమాయత్‌నగర్, ఏప్రిల్ 14: సమాజ నిర్మాణంలో కవుల పాత్ర ఎంతో కీలకమని అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి, సాహిత్య విభాగం అధ్యక్షుడు చిక్కా రామదాసు అన్నారు. నారాయణగూడలోని పద్మశాలి భవన్‌లో ఉగాది పర్వదిన సందర్భంగా ఆదివారం కవి సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రంగాల్లో సేవలందిస్తున్న పద్మశాలిలు అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కవులు, కవయిత్రులకు ఉగాది సాహితీ పురస్కారాలను అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు డాక్టర్ పుట్ట పాండు రంగయ్య, దనం దుశ్యంతల, వనం విశ్వనాథం, వంగరి విష్ణు, ఆచార్య వంగరి త్రివేణి పాల్గొన్నారు.

'అతిథి దేవోభవ, యంగ్ బ్లడ్ ఎథీనా' పుస్తకాల ఆవిష్కరణ

బంజారాహిల్స్, ఏప్రిల్ 14: సుచిర్ ఇండియా వ్యవస్థాపకుడు లయన్ కిరణ్ కుమార్తెలు రూపాలి యదుగిరి, దీప్షిక యదుగిరి రచించిన రెండు పుస్తకాలను ప్రముఖ వ్యాపారవేత్త, పద్మశ్రీ బీవీఆర్ మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ఆదివారం ఆవిష్కరించారు. బంజారాహిల్స్‌లోని రాడిసన్ బ్లూ హోటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భారత దేశంలో ఆతిథ్య పరిశ్రమలో అవకాశాల గురించి రూపాలి యదుగిరి రచించిన 'అతిథి దేవోభవ' పుస్తకాన్ని, వ్యక్తిత్వ వికాసంపై దీప్షికా యదుగిరి రాసిన 'యంగ్ బ్లడ్ ఎథీనా' పుస్తకాలను ఆవిష్కరించిన అనంతరం, మోహన్‌రెడ్డి మాట్లాడుతూ, చిన్న వయస్సులోనే వ్యాపార రంగంలో ప్రతిభ కనబరుస్తుండటంతో పాటు పుస్తకాలు రాయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


రాడిసన్ బ్లూ హోటల్‌లో పుస్తకాలను ఆవిష్కరిస్తున్న బీవీకే మోహన్ రెడ్డి, చిత్రంలో రచయిత్రులు

20 ఏండ్లుగా ఉచిత కంప్యూటర్ శిక్షణ

ఖైరతాబాద్, ఏప్రిల్ 14: ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అందిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ 20 ఏండ్లు పూర్తి చేసుకున్నది. గత రెండు దశాబ్దాలుగా ఉత్సవ కమిటీ కార్యనిర్వహణ కార్యదర్శి సింగరి రాజ్ కుమార్ విద్యార్థులు, నిరుద్యోగులు, గృహిణుల కోసం ఉచిత కంప్యూటర్ శిక్షణ అందిస్తున్నారు. సమ్మర్ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు ఆదివారం బడా గణేశ్ మండపం వద్దనున్న కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత విష్ణువర్ధన్ రెడ్డి సర్టిఫికెట్లను అందజేశారు.

సమస్యల పరిష్కారంలో బీజేపీ విఫలం

హిమాయత్‌నగర్, ఏప్రిల్ 14: దేశ వ్యాప్తంగా యువజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో మోదీ ప్రభుత్వం విఫలమైందని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్య నిర్వహక అధ్య క్షుడు నెర్లకంటి శ్రీకాంత్ ఆరోపించారు. హిమాయత్ నగర్‌లోని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేండ్ల కాలంలో మతం పేరిట ప్రజల మధ్య వైషమ్యాలు పెంచేందుకే కేంద్రం పనిచేసిందే తప్ప యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించలేదన్నారు. యువతలో సామర్థ్యం ఉన్నప్పటికీ చదువుకు తగ్గ ఉద్యోగాలు లేక నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. నేడు హిమాయత్‌నగర్‌లోని ఎస్ ఎన్‌రెడ్డి భవన్‌లో యువత సమస్యలపై జరిగే అవగాహన సదస్సుకు యువకులు తరలి వచ్చి విజయవంతం చేయాలన్నారు.

అదుపు తప్పిన కారు .. స్తంభం ధ్వంసం

బంజారాహిల్స్, ఏప్రిల్ 14: మితిమీరిన వేగంతో వచ్చిన బెంజ్ కారు ఢీకొట్టడంతో విద్యుత్ స్తంభం ధ్వంసమైంది. బంజారాహిల్స్ రోడ్ నం.10లోని స్టార్ ఆస్పత్రి సమీపంలో శనివారం అర్ధరాత్రి మెర్సిడెస్ బెంజ్ కారు మితిమీరిన వేగంతో అదుపుతప్పి రోడ్డు పక్కనున్న కరెంట్ పోల్‌ను ఢీకొట్టింది. దీంతో కరెంట్ స్తంభం ధ్వంసమై, కేబుల్స్ తెగిపోయాయి. ఆ సమయంలో రోడ్డుపై వాహనాలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. నిర్లక్ష్యంతో కారు నడిపించిన డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలంటూ విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ వేణుమాధవ్ ఇచ్చిన ఫిర్యాదుతో బంజారాహిల్స్ పోలీసులు ఐపీసీ 279, 336తో పాటు పీడీపీపీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.